


దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

# నీలగిరి శంఖారావమ్

సమగ్ర సమాచార దర్శిని | తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ సంపుటి :05 సంచిక :124 ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ ఆదివారం 30-08-2026 పేజీలు : 4 వెల : రూ. 3/-

## రాష్ట్రాన్ని నాశనం చేయాలన్నదే వైఎస్ జగన్ సంకల్పం : కేంద్ర మంత్రి

అమరావతి, వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగించిన విధ్వంసాన్ని భరించలేకే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆ పార్టీని దారుణంగా ఓడించారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే జగన్ ఏకైక సంకల్పమని ఆరోపించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై ప్రశ్నించే సత్తా లేని జగన్ కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే మీడియా ముందుకు వచ్చి విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించడానికి ఎంతో అవకాశం ఉన్నప్పటికీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ ఎందుకు రావడం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. తన పార్టీ నేతలకు ఒక డైరెక్షన్ ఇవ్వడం కోసం, ఉనికిని కాపాడుకోవడం కోసమే ఆయన మాట్లాడుతున్నారని, కానీ ఆయన చేస్తున్న విమర్శల్లో ఏ ఒక్కదానికి నేటికీ ఆధారాలు చూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు రాకూడదు, ఏ ఒక్కరూ బాగుపడకూడదనే దుర్బుద్ధితోనే జగన్ ప్రయత్నాలు సాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి కొండంత అండగా ఉన్నారని చెప్పారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దానిని ఖచ్చితంగా సాధించి తీరతామని ధీమా వ్యక్తంచేశారు.

## హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం.. నిందితుడి అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు 29: నగరంలోని శామీర్‌పేట్‌లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుపడటం కలకలం రేపింది. యువత, చిన్నారులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీఎత్తున గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్, అతడి భార్య పూజారి కొంతకాలంగా శామీర్‌పేట్‌లో నివసిస్తున్నారు. వారు ఓ పాన్‌షాప్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వారు.. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారు. పాన్‌షాప్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. సదరు షాప్‌పై దాడి చేశారు. బైద్‌నాథ్‌ను అరెస్ట్ చేసి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు పాఠశాలలు, కాలేజీల వద్ద నిఘా పెంచారు. తల్లిదండ్రులు తమ పిల్లలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.

## పార్టీ నేతలతో టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు భేటీ.. కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్, ఆగస్టు 29: తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు(శనివారం) రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ



బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు

## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు : మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్, ఆగస్టు 29: సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. (శనివారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

## కాంగ్రెస్ సంస్థాగత ప్రక్షాళన షురూ : మండల, పట్టణ అధ్యక్షుల ఎంపికపై పీసీసీ చీఫ్ ఆదేశాలు

హైదరాబాద్ : తెలంగాణలో మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియకు పీసీసీ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఆయా జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమిస్తూ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియమిత పరిశీలకులు తక్షణమే సంబంధిత ప్రాంతాల్లో పర్యటించి మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు అర్హులైన ఆశావహుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. సిద్ధం చేసిన జాబితాలను ఈ నెల 31లోగా తనకు సమర్పించాలని మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేలా అర్హత, పార్టీకి చేసిన సేవ, నాయకత్వ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని ఆశావహుల వివరాలను సేకరించాలని పరిశీలకులకు స్పష్టం చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి కూన శ్రీశైలం గౌడ్, ఎండీ ఖాజా ఫక్రుద్దీన్.. సిద్దిపేట నియోజకవర్గానికి ఎన్.ప్రీతమ్, పవన్ మల్లాడి.. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి కుందూరు రఘువీర్‌రెడ్డి, వట్టికూటి రామారావుగౌడ్.. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రాచమల్ల సిద్దేశ్వర్, బోజ్జా సంధ్యారెడ్డి.. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి కె. శంకర్‌నాయక్, పల్లె శ్రీనివాస్‌గౌడ్.. బాన్సువాడ నియోజకవర్గానికి అజ్మతుల్లా హుస్సేనీ, నడిమళ్ల యాదయ్య ముదిరాజ్.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఆర్. రఘురాం రెడ్డి,



కాసబ శ్రీనివాస్.. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎడుపుగంటి సుబ్బారావు.. జహీరాబాద్ నియోజకవర్గానికి అజ్మతుల్లా హుస్సేనీ, జూలూరు ధనలక్ష్మిగౌడ్‌ను పరిశీలకులుగా నియమించారు. మండల, పట్టణ, డివిజన్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే విధంగా అర్హులైన ఆశావహుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి జాబితాలను సిద్ధం చేయాలని టీపీసీసీ ఆదేశించింది. ఎంపిక ప్రక్రియలో పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పిస్తూ సంస్థాగతంగా కాంగ్రెస్‌ను మరింత పటిష్ఠం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన ఎంఐఎం

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వివాదాస్పద వీడియోల వ్యవహారంలో ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (MIM) పార్టీ తీవ్ర నిర్ణయం తీసుకుంది. పార్టీకి చెందిన ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ అధిష్ఠానం కీలక ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ఆయన తక్షణమే తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని పార్టీ స్పష్టం చేసింది. అత్తాపూర్ ఘటన మరియు ఓల్డ్ సిటీ జర్నలిస్టు ఆరోపణలు హైదరాబాద్‌లోని అత్తాపూర్ ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్న సమయంలో ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ స్థానికులకు పట్టుబడ్డారని ఓ పాతబస్తీకి చెందిన జర్నలిస్టు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సమయంలో కొందరు యువకులు ఆయనను పట్టుకుని దెబ్బలు కొట్టడంతో పాటు వీడియోలు కూడా తీశారని సదరు జర్నలిస్టు పేర్కొనడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.

డీప్ ఫేక్ వీడియోలంటూ ఎమ్మెల్సీ పోలీసుల ఆశ్రయం

తనపై వస్తున్న ఆరోపణలు మరియు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న



వీడియోలపై ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ స్పందించారు. అవి పూర్తిగా సృష్టించబడిన 'డీప్ ఫేక్'వీడియోలని ఆయన కొట్టిపారేశారు. ఈ ఘటనపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ, పార్టీ పరంగా తీవ్ర విమర్శలు రావడంతో అధిష్ఠానం ఆయనపై వేటు వేసింది.

## మూడ్ ఆఫ్ తెలంగాణా...రేవంత్ కి సగం బలమేనా ?



హైదరాబాద్,తెలంగాణా రాజకీయం ప్రస్తుతం చూస్తే కాంగ్రెస్ కి ఆదరణ తగ్గుతోందా అన్న చర్చ అయితే వస్తోంది. ఎందుకంటే మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో తాజాగా వచ్చిన సర్వేలో కాంగ్రెస్ బలాన్ని సగానికి సగం చేసింది అని అంటున్నారు. 2024 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో అయితే మొత్తం 17 ఎంపీ సీట్లకు గానూ తెలంగాణాలో బీజేపీ అనూహ్యంగా ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకుంది. మరో ఎనిమిది సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంది. మజ్లీస్ ఒక్క సీటు దక్కించుకుంది. చిత్రంగా అంతకు ఎనిమిది నెలల ముందు దాకా అధికారంలో ఉంటూ బలంగా నిలిచిన బీఆర్ఎస్ ఒక్క సీటూ కూడా గెలుచుకోలేకపోయింది. దాంతో గులాబీ పార్టీ ప్రభావం ఏమీ లేదన్న భావనను ప్రత్యర్థులు వ్యాప్తి చేయడం మొదలెట్టారు. అంతే కాదు కాంగ్రెస్ నేతలు కూడా కారు పార్టీ ఇక ఇంతే సంగతులు అని కూడా సెటైర్లు వేశారు. మరోవైపు బీజేపీ మొత్తానికి మొత్తం సీట్లు వచ్చే సారి గెలుచుకుంటామని అంటూ వస్తోంది.

పెరిగిన కమలం :

ఇక అగస్ట్ 2026 పేరుతో విడుదల చేసిన మూడ్ ఆఫ్ ది నేషన్ లో భాగంగా తెలంగాణాలో పల్స్ ని ఈ సర్వే పట్టుకునే ప్రయత్నం చేసింది. దాని ప్రకారం చూస్తే కనుక మొత్తం 17 సీట్లలో బీజేపీకి 9 దక్కుతాయని వచ్చింది. అంటే ఒక సీటు అదనం అన్న మాట. ఈ రెండేళ్లలో ఆ విధంగా కమలం బలం పెరిగింది అని అంటున్నారు. అదే విధంగా చూస్తే కాంగ్రెస్ ఎనిమిది సీట్లలో

## అంటరానితనంపై రాహుల్ గాంధీ గర్జన!



న్యూఢిల్లీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో ఎదురైన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. 'శుద్ధీకరణ' పేరుతో అంటరానితనానికి పాల్పడ్డారంటూ వస్తున్న ఆరోపణలపై 20 రోజులు గడిచినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడంపై ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఖర్గేను అవమానించిన ఘటన మాత్రమే కాదని, దేశంలోని ప్రతి దళితుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే అంశమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరానితనాన్ని పూర్తిగా నిషేధించిందని గుర్తు చేశారు. రాజ్యాంగం నిషేధించిన వివక్షను 'శుద్ధీకరణ' పేరుతో సమర్థించడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో దళితులు పుట్టినప్పటి నుంచి జీవితంలోని అనేక దశల్లో వివక్ష, అవమానాలను ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల గొంతు ఎంత బలంగా వినిపిస్తే వారిపై దాడులు కూడా అంతే తీవ్రంగా జరుగుతున్నాయని ఆరోపించారు. హల్ద్వానీలో ఖర్గేకు జరిగిన ఘటనను అంటరానితనానికి ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 20 రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. దళితుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వంపై కూడా రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. దళితుల పట్ల ప్రభుత్వ వైఖరిపై దేశ ప్రజలకు స్పష్టత ఉందని అన్నారు. ఇప్పుడు బాధ్యత బీజేపీపై ఉందని, చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుల వివక్షకు తావులేని సమాజం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రతి దళితుడి గౌరవం, హక్కులు, న్యాయం కోసం తమ పార్టీ నిలబడుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగమే తమ బలమని, సమానత్వమే తమ సంకల్పమని, న్యాయమే తమ పోరాటమని ఆయన ఉద్ఘాటించారు. ఖర్గే ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్, న్యాయం జరగకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలతో ఖర్గే ఘటన మరోసారి జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.



## సంపాదకీయం

**ఆదివారం 30-08-2026**

# 'జన్‌ధన్' ఆర్థిక భాగస్వామ్యానికి పునాది

"భారతీయులందరినీ అధికారిక ఆర్థిక వ్యవస్థలోకి తీసుకొచ్చేందుకు పన్నెండేళ్ల క్రితం 2014 ఆగస్టు 28న ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) పథకం ప్రారంభమైంది. సామాజిక మార్పునకు ఎంతో ఉపయోగపడిన పథకమిది. ఈరోజు వెనక్కి తిరిగి చూసుకుంటే, ఎన్ని ఖాతాలు ప్రారంభించాం అనేది కాకుండా ఆర్థిక సమ్మిళితత్వం అనే భావన ఎలా మారిందనేదే ముఖ్యం." జన్‌ధన్ కింద బ్యాంకుల్లో దాదాపు 59 కోట్ల ఖాతాలు ప్రారంభించారు. వీటిలో రూ.3 లక్షల కోట్లకు మించి డిపాజిట్లు ఉన్నాయి. లబ్ధిదారుల్లో సగానికి పైగా మహిళలే. దాదాపు అయిదింట నాలుగు వంతుల ఖాతాలు గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల శాఖల్లో ఉన్నాయి. ఈ గణాంకాలు అధికారిక బ్యాంకింగ్ సేవల విస్తరణ ఎంత విజయవంతంగా జరిగిందో తెలియజేస్తున్నాయి. జన్‌ధన్ విజయం సాధించడంలో ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థదే కీలక పాత్ర. పీఎంజేడీవై ఖాతాల్లో దాదాపు 80శాతం ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ఈ పథకంలో మరింత చురుగ్గా భాగమైంది. ప్రస్తుతం ఎస్‌బీఐలో దాదాపు 16 కోట్ల పీఎంజేడీవై ఖాతాలున్నాయి. ఇవి గతంలో అధికారిక ఆర్థిక సేవలు పరిమితంగా ఉన్న లేదా అసలే అందుబాటులో లేని అనేక ప్రాంతాలకు బ్యాంకింగ్‌ను చేరువ చేశాయి. ఈ ఖాతాల సంఖ్యకంటే మరింత ముఖ్యమైన మార్పు బ్యాంకింగ్ సంబంధాల స్వభావంలో వచ్చిందనేది నా అభిప్రాయం.

సామాన్యులూ బ్యాంకింగ్ వ్యవస్థలోకి...

జన్‌ధన్ ప్రారంభమైనప్పుడు, ఈ ఖాతాలను జీరో బ్యాలెన్స్ ఖాతాలుగా పేర్కొనేవారు. ఇప్పుడు చూస్తే పీఎంజేడీవై ఖాతాల్లో సగటు నిల్వ రూ.5,000ను మించింది. అంటే ఈ ఖాతాలు అతి సామాన్యులనూ బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం మాత్రమే కాదు; వారు కూడా పొదుపు చేయడానికి, ఆదాయాన్ని స్వీకరించడానికి, చెల్లింపులు చేయడానికి ఉపయోగపడుతున్నాయి. ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని ఏర్పరచుకోవడానికి బ్యాంకింగ్‌ను సామాన్యులూ వినియోగిస్తున్నారు. ఈ పరిణామాన్ని చాలా దగ్గరగా చూసే అవకాశం నాకు లభించింది. కొత్త ఖాతాదారును బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడంలో తొలి అడుగు ఎంత కష్టమైనదో నాకు తెలుసు. జన్‌ధన్ రూపంలో ఇది నెరవేరింది. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) వంటి సరళమైన బీమా, పింఛన్ ఉత్పత్తుల ద్వారా ఆర్థిక సమ్మిళితత్వం బ్యాంకు ఖాతాను మించి విస్తరించింది. ఇవి కుటుంబాలకు మెరుగైన ఆర్థిక రక్షణతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక పునాది అందిస్తున్నాయి. ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి వంటి కార్యక్రమాల ద్వారా ఒనగూడుతున్న సమ్మిళిత రుణ సౌకర్యం కూడా ఈ ప్రయాణంలో ముఖ్యమైన భాగంగా మారింది. సంప్రదాయ బ్యాంకింగ్ సేవల ద్వారా చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులతో పాటు అట్టడుగు వర్గాలకూ అధికారిక రుణాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో ఈ పథకాలు సాయపడుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లొచ్చు. దేశంలో డిజిటల్ ఆర్థిక మౌలిక సదుపాయాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండటం దీనికి ఉపకరిస్తోంది. ఆర్థిక కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నా, ఇప్పటికీ అవసరమైన ధ్రువీకరణలు, తగినంత ఆర్థిక సమాచారం లేని ప్రజలు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంచనా వేయడం గతంలో అధికారిక ఆర్థిక వ్యవస్థకు కష్టంగా ఉండేది.పీఎంజేడీవైలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. 32 కోట్ల మందికి పైగా మహిళలు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఉన్నారు. సొంత బ్యాంకు ఖాతా వల్ల, ఒక మహిళ ఆర్థిక వ్యవస్థతో వ్యవహరించే విధానమే మారిపోతుంది. ఆదాయాన్ని స్వీకరించడానికి, పొదుపు చేసుకోవడానికి, రుణం పొందడానికి, చివరికి ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి సొంత ఖాతా పునాది అవుతోంది. స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)తో అనుసంధానం, మహిళలను మరింత శక్తిమంతంగా మారుస్తోంది. ప్రస్తుతం ఎస్‌హెచ్‌జీల్లో 10 కోట్లమందికి పైగా మహిళలు ఉన్నారు. ఇందులో పది శాతానికి పైగా మహిళలకు ఎస్‌బీఐ మద్దతు ఇస్తోంది. రైతులు, చిన్న వ్యాపారులు, స్వయంఉపాధి పొందుతున్న వారికీ ఇదే వర్తిస్తుంది. మొత్తం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో 1.8 లక్షలకు పైగా శాఖలతోపాటు, 17లక్షల మందికి పైగా బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు. వీరిద్వారా అధికారిక బ్యాంకింగ్ సేవలు ప్రజలకు చేరుతున్నాయి. అయితే ఆర్థిక పథకాలు, సేవలు సరళంగా, సురక్షితంగా, అందుబాటు ధరల్లో లభించేలా చూడటమే కీలకం. ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ ప్రజా మౌలిక వసతులు ఇందులో ముఖ్యం. అకౌంట్ అగ్రిగేటర్, యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్, డిజిటల్ చెల్లింపులు, భద్రతా చర్యల వంటివి ఖాతాదారు ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగ్గా అర్థం చేసుకోవడానికి సాయపడుతున్నాయి. ఇందువల్లే కొత్తగా రుణం తీసుకునే వ్యక్తులకు అధికారిక ఆర్థిక సేవలు మరింతగా అందుబాటులోకి వస్తున్నాయి.

అపూర్వ స్థాయిలో సమ్మిళితత్వం


సాంకేతికత బ్యాంకింగ్‌ను మరింత సరళంగా మారుస్తోంది. డిజిటల్ ఇంటర్‌ఫేస్‌లతో సౌకర్యంగా లేని ఖాతాదార్లకు సహాయం చేయడానికి వాయిస్ ఇంటర్‌ఫేస్‌లు, భారతీయ భాషల్లో సేవలు, అసిస్టెడ్ బ్యాంకింగ్, సులభమైన అప్లికేషన్లు, కృత్రిమమేధ(ఏఐ) ఆధారిత కస్టమర్ సపోర్ట్‌పై కృషి చేస్తున్నాం. బ్యాంకింగ్ సేవలను మరింతగా వ్యక్తిగతీకరించే సామర్థ్యం ఏఐకి ఉంది. సాంకేతికత ద్వారా ఖర్చు తగ్గించుకుని, మరింత మందికి బ్యాంకులు సేవలు అందించగలవు. ఖాతాదారు ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని, అవసరమైన సూచనలు అందించే ప్రపంచం వైపు మనం అడుగులు వేస్తున్నాం. జన్‌ధన్ మొదటి పన్నెండేళ్లలో ఆర్థిక సమ్మిళితత్వాన్ని అపూర్వ స్థాయిలో సాధించవచ్చని రుజువైంది. మరింత ఆర్థిక స్థిరత్వం, బలమైన వ్యాపారాలు, మహిళలకు మరిన్ని అవకాశాలు, బాధ్యతాయుత రుణాలకు మెరుగైన ప్రాధాన్యం ఇవ్వడం భవిష్యత్తులో సాకారమవుతాయి. మనదేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తున్నందున ఆర్థిక సమ్మిళితత్వం ఒక లక్ష్యంగా మాత్రమే కాకుండా, విస్తృత ఆర్థిక భాగస్వామ్యానికి ముఖ్యమైన పునాదిగా మారుతుంది.

# బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు



హైదరాబాద్,ఏడేళ్ల విరామం అనేది చిన్న విషయం కాదు, ముఖ్యంగా విస్తృతంగా వాణిజ్యం చేసుకుంటూ, సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా తరచుగా విభేదించే రెండు పొరుగు దేశాలైన భారత్, చైనాల విషయంలో ఇది మరింత ముఖ్యమైనది. ఇప్పుడు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనపై వార్తలు వస్తున్నాయి. ఆయన సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కానున్నారు. ఆయనతో పాటు సుమారు 400 మంది అధికారులతో కూడిన ఒక పెద్ద ప్రతినిధి బృందం రావచ్చని సమాచారం. హోటళ్లను సమీక్షిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యటన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అయినప్పటికీ, షీ భారతదేశానికి వస్తున్నారని బీజింగ్ ఇంకా ప్రకటించలేదు. సన్నాహాలు ఇంత విస్తృతంగా ఉంటే, ప్రకటనలో ఎందుకీ ఆలస్యం? చివరి నిమిషం వరకు చైనా తన వ్యూహాలను గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తోందా? లేక మోదీ, షీల మధ్య ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అజెండా ఇంకా ఖరారు కాలేదా? మీడియా నివేదికల నుంచి వస్తున్న కొన్ని వార్తల తర్వాత ఈ ప్రశ్నలు మరింత పెద్దవిగా మారాయి. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారతదేశాన్ని సందర్శించారు. ఆయన మహాబలిపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు . సముద్ర తీరంలో ఇద్దరు నాయకులు ఉన్న ఫోటోలు వార్తల్లో ప్రముఖంగా నిలిచాయి. అప్పటి వాతావరణం భిన్నంగా ఉండేది. కొన్ని నెలల తర్వాత, గాల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలో భారత, చైనా సైనికులు మరణించారు. సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరు దేశాలు భారీ సంఖ్యలో సైనిక బలగాలను మోహరించాయి. చైనా యాప్‌లపై భారత్ కఠిన చర్యలు చేపట్టింది. పెట్టుబడులు, వాణిజ్యం కూడా కష్టంగా మారాయి. అక్టోబర్ 2024లో గస్తీలు , దళాల ఉపసంహరణపై కొంత ఒప్పందం కుదిరింది. చర్చలు పునఃప్రారంభమయ్యాయి, కానీ సంబంధాలలో ఏర్పడిన చీలిక మాత్రం నయం కాలేదు. ఇప్పుడు, ఒకవేళ షీ భారతదేశానికి వస్తే, ఆయన విమానం కేవలం ఒక విదేశీ అతిథిని మాత్రమే తీసుకురాదు. అది తనతో పాటు ఏడేళ్ల ఉద్రిక్తతను, గాల్వాన్ లోయ జ్ఞాపకాలను, భవిష్యత్తుపై ఎన్నో ఆశలను కూడా తీసుకువస్తుంది.ప్రపంచ వాణిజ్యం చుట్టూ ఒక కొత్త ఘర్షణ మొదలవుతోంది. అమెరికా ఒత్తిడి పెరిగింది. చైనా కొత్త మార్కెట్లను, బలమైన భాగస్వాములను కోరుకుంటోంది. భారతదేశం ఒక ప్రధాన ప్రపంచ మార్కెట్ , గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా కూడా మారింది. భారతదేశంతో ఘర్షణలు కొనసాగించడం చైనాకు కూడా ప్రయోజనకరం కాదు, ముఖ్యంగా అది బహుముఖంగా ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో. అందుకే షీ సంభావ్య పర్యటన ఆకస్మిక స్నేహ సంకేతం కాదు. అది చైనాకు ఒక అవసరం కావచ్చు. అయితే, తన సంబంధాలను చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్న ఏకైక దేశం చైనా మాత్రమే కాదు. సరిహద్దులో నిరంతర ఉద్రిక్తతను భారత్ కూడా కోరుకోవడం లేదు. దీర్ఘకాలిక సైనిక మోహరింపులు ఖర్చుతో కూడుకున్నవి. వాణిజ్య అనిశ్చితి భారతీయ కంపెనీలపై కూడా ప్రభావం చూపుతుంది ఇద్దరూ సంభాషణ కోరుకుంటున్నారు. తేడా ఒక్కటే, ఇద్దరూ తమ తమ పద్ధతుల్లో మాట్లాడాలని కోరుకుంటున్నారు.చైనా జాతీయ జాతకం అక్టోబర్ 1, 1949 నాటిది. దాని లగ్నం మకర రాశి. సెప్టెంబర్ 2026లో, గురు గ్రహం దాని జాతకంలో ఏడవ ఇంట్లో ఉంటుంది.దేశ జాతకంలో ఏడవ ఇల్లు ఇతర దేశాలతో సంబంధాలను మరియు ముఖాముఖి సంభాషణలను సూచిస్తుంది. ఇక్కడ గురు గ్రహం బలమైన స్థానం, ప్రధాన అంతర్జాతీయ వేదికలపై చైనా భాగస్వామ్యాన్ని పెంచగలదు. మరో ముఖ్యమైన సూచన ఏంటంటే, చైనా జాతకంలో ఆగస్టు 25 నుంచి అక్టోబర్ 2 వరకు గురు ముద్రా దశ అమలులో ఉంటుంది. ఈ కాలం విదేశీ సంబంధాలు, పెద్ద సమూహాలు , దౌత్యపరమైన విజయాలతో ముడిపడి ఉంటుంది. ఇదే కాలంలో బ్రిక్స్ సదస్సు జరుగుతోంది. ఈ యాదృచ్ఛికతను విస్మరించలేము.సెప్టెంబర్‌లో చైనా రాశిఫలాలు ప్రధాన విదేశీ పర్యటనలు, ఉన్నత స్థాయి చర్చలకు అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ఇది షీ భారతదేశ పర్యటనకు ఉన్న అవకాశాలను బలపరుస్తుంది. అయితే, ఇక్కడ చేసిన విశ్లేషణ చైనా జాతీయ రాశిఫలాలను ప్రతిబింబిస్తుంది కానీ షీ వ్యక్తిగత రాశిఫలాలను కాదు కాబట్టి, దీనిపై ఒక నిశ్చయాత్మక నిర్ధారణకు రాలేము.భారతదేశ జాతకం వృషభ లగ్నం. సెప్టెంబరులో, గురు గ్రహం పొరుగువారు, సమాచార మార్పిడి చర్చలకు సంబంధించిన తృతీయ భావంలో ఉంటుంది. దీని అర్థం, న్యూఢిల్లీ చర్చల నుంచి వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కానీ కథ ఇక్కడితో ముగియదు. భారతదేశ జాతకంలో, ఆ సమయంలో ఏడవ ఇంటికి సంబంధించిన రాహువు ముద్రా దశ ప్రభావంలో ఉంటుంది. రాహువు విదేశీ కార్యకలాపాలను పెంచుతుంది, కానీ అన్ని విషయాలపై స్పష్టతను ఇవ్వదు. ప్రజలు ఒకటి చెబుతుండగా, తెర వెనుక మరొకటి జరుగుతూ ఉండవచ్చు.ఈ కారణంగానే పర్యటన ప్రకటన ఆలస్యం కావచ్చు. మోదీ-షి జిన్‌పింగ్ సమావేశపు అజెండా కూడా చివరి నిమిషంలో మారవచ్చు. ఒక కీలక ప్రకటనపై చర్చ జరిగే అవకాశం కూడా ఉంది, కానీ దాని ఫలితం పరిమితంగానే ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, భారత్ తలుపులు తెరుస్తుంది, కానీ అప్రమత్తతను మాత్రం తగ్గించుకోదు.షీ రాకతో సరిహద్దు వివాదం పరిష్కారమవుతుందనడానికి ఎలాంటి సూచన లేదు. గ్రహాలు చర్చలకు సహకరిస్తున్నాయి, కానీ అవి తక్షణమే విశ్వాసాన్ని పునరుద్ధరిస్తున్నట్లు కనిపించడం లేదు. అవును, సరిహద్దులో సైనికుల ఘర్షణల ఘటనలను నివారించడానికి కొత్త పద్ధతులను కనుగొనవచ్చు. సైనిక అధికారుల మధ్య సమావేశాలు పెరగవచ్చు. గస్తీ నియమాలను మళ్లీ చర్చించవచ్చు. దీని అర్థం ఏంటంటే, సెప్టెంబర్‌లో ఒక పరిష్కారం దొరకకపోవచ్చు, కానీ పరిష్కారానికి ఒక కొత్త మార్గం దొరకవచ్చు. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇద్దరు నాయకులు కరచాలనం చేసినంత మాత్రాన వాస్తవ నియంత్రణ రేఖ వద్ద అంతా పరిష్కారమైనట్లు కాదు.భారతదేశంలో ఉపయోగించే మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు మరియు సౌర పరికరాలలోని అనేక భాగాలు చైనా నుంచి వస్తాయి. మెరుగైన సంబంధాలు వస్తువుల సరఫరాను సులభతరం చేయడంతో పాటు భారతీయ పరిశ్రమలకు అనిశ్చితిని తగ్గించగలవు. అయితే, మొబైల్ ఫోన్లు లేదా కార్లు వెంటనే చౌకగా మారతాయని చెప్పడం తప్పు. పన్నులు, డాలర్ విలువ, కార్పొరేట్ నిర్ణయాలు కూడా ధరలను నిర్ణయిస్తాయి. తక్షణ ప్రభావాలు ఇతర ప్రాంతాలలో కనిపించవచ్చు. ప్రత్యక్ష విమాన సర్వీసులు పెరగవచ్చు. వీసా నిబంధనలు సడలించబడవచ్చు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు , యాత్రికుల రాకపోకలు సులభతరం కావచ్చు. ఇవి చిన్న అడుగులుగా అనిపించవచ్చు, కానీ రెండు దేశాల మధ్య దెబ్బతిన్న నమ్మకం తరచుగా ఇలాగే తిరిగి ఏర్పడుతుంది.భారత్, చైనా జాతకాలు సెప్టెంబర్‌లో చర్చలు జరుగుతాయని బలంగా సూచిస్తున్నాయి. షీ జిన్‌పింగ్ కూడా పర్యటించే అవకాశం ఉంది, బహుశా మోదీతో విడిగా సమావేశం కావచ్చు. కొన్ని చిన్న నిర్ణయాలు కూడా వెలువడవచ్చు. అయితే, ఈ జాతకం ఒక హెచ్చరికను కూడా అందిస్తోంది. చైనా చెప్పే మాటలను, క్షేత్రస్థాయిలో చేసే పనులను వేరువేరుగా విశ్లేషించాలి. అందువల్ల, సెప్టెంబర్ 12న షీ భారతదేశానికి రావడం ఈ కథకు ముగింపు కాదు. అది కేవలం ఆరంభం మాత్రమే అవుతుంది. సమావేశం తర్వాతే అసలైన సమాధానం వస్తుంది.

# పుష్ప స్టైల్‌లో అక్రమ దందా..



మెట్‌పల్లి, సినిమాల్లో కనిపించే అక్రమ దందా స్టైల్‌ను తలపించేలా.. రహస్య అరలు ఏర్పాటు చేసిన వ్యాన్‌లో భారీగా మద్యాన్ని దాచిపెట్టి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న ముఠా గుట్టును మెట్‌పల్లి ఎక్సైజ్ అధికారులు రట్టు చేశారు. దాద్రా నగర్ హవేలీ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న 70 బాక్కుల ఇంపీరియల్ బ్లూ (ఐబీ) మద్యం పట్టుబడింది. తెలంగాణ మార్కెట్‌లో ఈ మద్యం విలువ సుమారు రూ. 6.38 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్ట్ చేసి, మద్యం రవాణాకు ఉపయోగించిన వ్యాన్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఒక కేసు.. మరో భారీ డంప్‌కు దారి

ఈ నెల 14న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో 13 బాక్సుల అక్రమ మద్యం పట్టుబడిన కేసు.. ఈ భారీ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు కీలకంగా మారింది. ఆ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు దర్యాప్తును కొనసాగించారు. నిందితుల నుంచి సేకరించిన సమాచారం, ఫోన్ వివరాలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడంతో జిల్లాలోకి భారీగా మద్యం తరలిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. 13 బాక్సులతో మొదలైన దర్యాప్తు.. ఏకంగా 70 బాక్సుల డంప్‌ను పట్టుకునే స్థాయికి చేరింది.

భీవండి వ్యక్తి కీలక పాత్ర

దర్యాప్తులో మహారాష్ట్రలోని భీవండికి చెందిన ప్రవీణ్ సిరిగిరి కీలక వ్యక్తిగా గుర్తించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. దాద్రా నగర్ హవేలీకి వెళ్లి సుమారు రూ.2.85 లక్షలకు 70 బాక్సుల ఐబీ మద్యం కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. అక్కడి నుంచి తెలంగాణలోని కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌కు మద్యాన్ని తరలించేందుకు డ్రైవర్ ప్రదీప్ జైస్వాల్, అతడి స్నేహితుడు అజయ్ భగవాన్తో రవాణా ఒప్పందం కుదుర్చుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

రూ.65 వేల రవాణా ఒప్పందం

ఇది సాధారణ సరుకు రవాణా కాదని.. పక్కా ప్రణాళికతో సాగించిన అక్రమ దందా అని దర్యాప్తులో తేలినట్లు అధికారులు తెలిపారు. భారీ మద్యం డంప్‌ను గమ్యస్థానానికి చేర్చేందుకు రూ.65 వేల రవాణా ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు. మద్యం ఎక్కడి నుంచి తీసుకురావాలి? ఎక్కడికి తరలించాలి? మార్గమధ్యంలో తనిఖీలు జరిగితే ఎలా తప్పించుకోవాలి? వంటి అంశాలపై ముందుగానే ప్రణాళిక వేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు.

వ్యాన్‌లో రహస్య అరలు.. 'పుష్ప' స్టైల్‌లో ప్లాన్!

మద్యం తరలింపులో నిందితులు ఉపయోగించిన పద్ధతి అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. వ్యాన్‌లో ప్రత్యేకంగా ర్యాక్‌లు, రహస్య అరలు ఏర్పాటు చేసి వాటిలో మద్యం బాక్సులను దాచారు. బయటకు చూస్తే సాధారణ సరుకు రవాణా వాహనంలా కనిపించేలా వ్యాన్‌ను మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు.సాధారణ తనిఖీల్లో మద్యం కనిపించకుండా ఉండేందుకే ఈ రహస్య అరలను ఏర్పాటు చేసినట్లు భావిస్తున్నారు. సినిమా సన్నివేశాలను తలపించేలా వాహనాన్ని సిద్ధం చేసి అక్రమ మద్యం రవాణాకు ఉపయోగించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

వారం రోజుల నిఘా.. తెల్లవారుజామున ఆపరేషన్

భారీగా మద్యం అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో మెట్‌పల్లి ఎక్సైజ్ అధికారులు అప్రమత్తమయ్యారు. వారం రోజులుగా నిందితుల కదలికలు, ప్రయాణ మార్గాలు, వాహనం కదలికలపై నిఘా పెట్టారు. గురువారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచే ప్రత్యేక రూట్‌వాచ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద వాహనాలపై నిఘా కొనసాగించారు. ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో అనుమానాస్పదంగా వెళ్తున్న వ్యాన్ అధికారుల కంటపడింది. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా తొలుత ఏమీ కనిపించలేదు. అయితే అనుమానం రావడంతో వ్యాన్‌లోని ప్రత్యేక అరలు, ర్యాక్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటిని తెరిచి చూడగా భారీగా ఐబీ మద్యం బాక్సులు బయటపడ్డాయి. లెక్కించగా మొత్తం 70 బాక్సులు ఉన్నట్లు గుర్తించారు.

ఇంకెంత పెద్ద నెట్‌వర్క్?

గంభీర్‌పూర్‌లో 13 బాక్సుల కేసు నుంచి మొదలైన దర్యాప్తు ఇప్పుడు 70 బాక్సుల భారీ డంప్ వరకు చేరడం పలు అనుమానాలకు తావిస్తోంది. దాద్రా నగర్ హవేలీ నుంచి మహారాష్ట్ర మీదుగా తెలంగాణలోకి మద్యం తరలిస్తున్న ఈ నెట్‌వర్క్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారన్నది ఆసక్తికరంగా మారింది. మద్యం కొనుగోలు చేసిన వారు, రవాణా చేసిన వారితోనే ఈ నెట్‌వర్క్ పరిమితమైందా? లేక జిల్లాలో అక్రమంగా మద్యం విక్రయించే మరికొందరికి కూడా సంబంధాలున్నాయా? అన్న కోణంలో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన మెట్‌పల్లి ఎక్సైజ్ సీఐ రాథోడ్‌తో పాటు సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి అభినందించారు. నిఘా, సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించి భారీ డంప్‌ను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిబ్బందిని ప్రభుత్వ పురస్కారాలకు సిఫార్సు చేస్తామని తెలిపారు.

సమాచారం ఇవ్వండి.. వివరాలు గోప్యం

# కొత్త దనం లేని జగన్ ప్రెస్ మీట్

విజయవాడ, వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి వారానికి ఒక్కసారి ప్రెస్ మీట్ పెడుతున్నారు. అయితే స్వల్ప వ్యవధిలో ఇలా ప్రెస్ మీట్ పెడుతుండడంతో పెద్దగా ఆసక్తికరమైన అంశాలు ఆయన మాట్లాడలేకపోతున్నారు. కనీసం నెలకోసారి ఇలా ప్రెస్ మీట్ పెడితే కొంత కొత్తదనం ఉండేది. పార్టీ నేతలతో ముందురోజు మాట్లాడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి వారానికి ఒక్కసారి ప్రెస్ మీట్ పెడుతున్నారు. అయితే స్వల్ప వ్యవధిలో ఇలా ప్రెస్ మీట్ పెడుతుండడంతో పెద్దగా ఆసక్తికరమైన అంశాలు ఆయన మాట్లాడలేకపోతున్నారు. కనీసం నెలకోసారి ఇలా ప్రెస్ మీట్ పెడితే కొంత కొత్తదనం ఉండేది. పార్టీ నేతలతో ముందురోజు మాట్లాడుతున్నారు. ఆ వీడియోలు బయటకు వస్తున్నాయి. ఆ తరువాత రోజు ప్రెస్ మీట్ పెట్టుకుని కొన్ని రకాల స్క్రిప్టులను చూసి మాట్లాడుతున్నారు. అందులో కొత్తదనం ఏమీ కనిపించడం లేదు. అటు తిరిగి ఇటు తిరిగి చంద్రబాబు ప్రభుత్వాన్ని తప్పు పట్టడం.. అవి తమ హయాంలోనే బాగా అమలు చేశామని చెప్పడం వంటివి మాత్రమే జరుగుతున్నాయి. ఈ వారాంతపు ప్రెస్ మీట్ లో కూడా అదే పరిస్థితి కనిపించింది.బీసీ రిజర్వేషన్ల అంశంపై జగన్మోహన్ రెడ్డి మరోసారి రాజకీయ విమర్శలు చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో రెండు డిప్యూటీ సీఎం పదవులతో పాటు కేబినెట్ లోని 25 మందిలో 11 మంది బీసీలకు ఇచ్చామని గుర్తు చేశారు. 40 శాతం మంత్రి పదవులకు వారికి కేటాయించామని ప్రస్తావించారు. అప్పట్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధపడితే కోర్టుల ద్వారా చంద్రబాబు అడ్డుకున్నారంటూ చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న కోర్టు తీర్పులను ప్రస్తావిస్తూ.. కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పేరుతో గ్రామాలకు దిగుతోందని ఆరోపించారు. అయితే ఇప్పుడు న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి బీసీ రిజర్వేషన్లు 34% కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దానిని స్వాగతించాల్సింది పోయి గతంలో తాను గొప్పగా చేశానని చెప్పుకునే ప్రయత్నం చేశారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఎలా నడుచుకుంది బలహీన వర్గాలకు తెలుసు.జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశాలు అంటేనే ముఖ్యంగా మీడియా ప్రతినిధులకు ఆసక్తి తగ్గిపోయింది. మెయిన్ మీడియా కంటే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు, రీల్స్ లో, ఇన్స్టాగ్రామ్ లో ఉన్నవారికి ఆసక్తి. ఇప్పుడు జగన్ చేసే వ్యాఖ్యలకు.. ఆయన హయాంలో జరిగిన పరిణామాలను జత పోలుస్తూ మీమ్స్ ఓ రేంజ్ లో వేసుకుంటారు. సోషల్ మీడియా తెరిస్తే అదే పనిగా జగన్ పైనే రీల్స్ కనబడుతూ ఉంటాయి. అందుకే వారాంతపు మీడియా సమావేశాలు మాత్రం బోర్ కొడుతున్నాయి. రాతపూర్వక స్క్రిప్టులు చదవడం తప్ప ప్రజలకు కొత్తగా చెప్పేదేమీ లేకుండా పోతోంది. అది కూడా సొంత అనుబంధ మీడియా ఛానల్ లైవ్ కవరేజ్ ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోతోంది. జగన్ మీడియా సమావేశాన్ని జనాలు లైట్ తీసుకుంటున్నారు. ఆయన చెప్పిన దాంట్లో విశ్వసనీయత కంటే మరో కోణంలో వెతుకులాట ఎక్కువగా కనిపిస్తోంది. ఇక తెలుసుకోవాల్సింది ఆయన మాత్రమే.

# ఉత్తరాంధ్రలో రియల్ జోరు

విశాఖపట్టణం,ఉత్తరాంధ్ర పారిశ్రామిక కేంద్రమైన శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పైడిభీమవరం, ఎచ్చెర్ల బెల్ట్‌లో స్థిరాస్తి వ్యాపారం మళ్లీ వేగం పుంజుకుంది. జాతీయ రహదారి అనుసంధానంతో ఉన్న ఈ కారిడార్‌లో ఫార్మా రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల విస్తరణ పనులు ఊపందుకోవడంతో నివాస స్థలాలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. పారిశ్రామిక వేత్తలు, కంపెనీల ఉద్యోగులతో పాటు స్థానిక ఇన్వెస్టర్లు ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో లేఅవుట్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.పైడిభీమవరం పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటిది కావడంతో అక్కడ పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు, టెక్నీషియన్లకు శాశ్వత నివాసాలు కల్పించే దిశగా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు సరికొత్త వెంచర్లను అందుబాటులోకి తెస్తున్నాయి. వీటికి తోడు ఎచ్చెర్ల పరిసర ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంతో పాటు పలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు కొలువై ఉండటంతో ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ అండ్ ఇండస్ట్రియల్ హబ్‌గా రూపాంతరం చెందింది. ఈ విద్యా, పారిశ్రామిక వాతావరణమే ఇక్కడ హౌసింగ్ లేఅవుట్ల విక్రయాలు పుంజుకోవడానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.మరొకవైపు విశాఖపట్నం-భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కారిడార్ ప్రభావం శ్రీకాకుళం జిల్లా సరిహద్దుల వరకు విస్తరించడంతో ఇక్కడ భూముల విలువలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో జాతీయ రహదారికి ఇరువైపులా వీఆర్డీఏ అనుమతులు పొందిన లేఅవుట్లు పెద్ద ఎత్తున రూపుదిద్దుకుంటున్నాయి. తక్కువ ధరకే ప్లాట్లు దొరకడం, భవిష్యత్తులో మంచి రాబడి ఇచ్చే అవకాశం ఉండటంతో మధ్యతరగతి గృహ కొనుగోలుదారులు ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు.ముగింపుగా చూస్తే, పైడిభీమవరం-ఎచ్చెర్ల పారిశ్రామిక కారిడార్ శ్రీకాకుళం జిల్లాలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న స్థిరాస్తి కేంద్రంగా మారుతోంది. ప్రభుత్వం కూడా ఈ కారిడార్‌లో రవాణా వసతులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుండటంతో రాబోయే రోజుల్లో ఇక్కడ నివాస గృహాల నిర్మాణాలు మరింత ఊపందుకుంటాయని, ఇది జిల్లా ఆర్థిక పురోగతికి మరింత తోడ్పడుతుందని స్థానిక స్థిరాస్తి నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వరదల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమంపై మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి,నేపాల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమ సమాచారాలపై మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఏపీ యాత్రీకులు క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. నలుగురు సురక్షితంగా ఉన్నారని... మరో ముగ్గురు ఆచూకీ లభ్యం కాలేదని ఏపీ ఢిల్లీ భవన్ అధికారులు తెలిపారు. కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, ఈషా ఫౌండేషన్ గ్రూప్ కు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మిలు ఆచూకీ లభించలేదని వెల్లడించారు,. మిస్సైన ముగ్గురి ఆచూకీని కనుగొనేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని లోకేష్ సూచించారు. చైనాలోని గైరోంగ్ ఎంబసీ వద్ద ఈషా ఫౌండేషన్ సభ్యుడు శశికుమార్ చివరిసారిగా కనిపించారు. కైలాస మానససరోవర యాత్రకు వెళ్లి వరదల్లో చిక్కుకున్నా కర్నూలు జిల్లాకు చెందిన భాస్కర్ శాస్త్రి సహా మరో ముగ్గురు క్షేమంగానే వున్నారు. సురక్షితంగా ఉన్న వారిని వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. యాత్రికుల భద్రతపై భారత రాయబార కార్యాలయం, చైనా, నేపాల్ ఎంబసీలు, గైరోంగ్ ఇమ్మిగ్రేషన్ సెంటర్, ఈషా ఫౌండేషన్ సంస్థలతో నిరంతర సంప్రదింపులు జరపాలని లోకేష్ సూచించారు. నేపాల్ లో చిక్కుకున్న యాత్రీకులు, మానస సరోవర యాత్రకు వెళ్లిన ఏపీ వాసులు సమాచారాన్ని ఆర్టీజీఎస్ అధికారులు తెలుసుకుంటున్నారు. మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి

# ఏకకాలంలో 8 ప్రాంతాల్లో తనిఖీలు

హైదరాబాద్,ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో భూగర్భజలవనరుల శాఖకు చెందిన మైనింగ్ ఏడీ జయరాజు నివాసం పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం సోదాలు నిర్వహిస్తున్నారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్నగర్లోని ఆయన నివాసంతో పాటు మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం జయరాజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనింగ్ ఏడీగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఆయన తన అధికారిక ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల పై ఏసీబీ అధికారులు ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. జయరాజుకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, ఆస్తుల పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలను అధికారులు ఇప్పటి వరకు లభించినవి..సోదాల్లో ఇప్పటివరకు రెండు కార్లు, రూ.1.50 లక్షల నగదు, రెండు పుస్తకాలు, జనగామ జిల్లాలోని 5 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన వివరాలు, ఫిక్స్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా పూర్తి కాకపోవడంతో మొత్తం ఆస్తుల విలువ, ఇతర కీలక పత్రాలు లేదా నగదు, బంగారం తదితర వివరాల పై స్పష్టత రావాల్సి ఉంది. సోదాలు పూర్తయిన అనంతరం ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న ఆస్తులు, పత్రాలు, ఇతర వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. సోదాలు కొనసాగుతుండటంతో పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.బోడుప్పల్ మైనింగ్ ఏడీ ఇంటి పై ఏసీబీ దాడులు.. ఏకకాలంలో 8 ప్రాంతాల్లో తనిఖీలుఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో భూగర్భజలవనరుల శాఖకు చెందిన మైనింగ్ ఏడీ జయరాజు నివాసం పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం సోదాలు నిర్వహిస్తున్నారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్నగర్లోని ఆయన నివాసంతో పాటు మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం జయరాజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనింగ్ ఏడీగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఆయన తన అధికారిక ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల పై ఏసీబీ అధికారులు ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. జయరాజుకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, ఆస్తుల పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలను అధికారులు ఇప్పటి వరకు లభించినవి..సోదాల్లో ఇప్పటివరకు రెండు కార్లు, రూ.1.50 లక్షల నగదు, రెండు పుస్తకాలు, జనగామ జిల్లాలోని 5 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన వివరాలు, ఫిక్స్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా పూర్తి కాకపోవడంతో మొత్తం ఆస్తుల విలువ, ఇతర కీలక పత్రాలు లేదా నగదు, బంగారం తదితర వివరాల పై స్పష్టత రావాల్సి ఉంది. సోదాలు పూర్తయిన అనంతరం ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న ఆస్తులు, పత్రాలు, ఇతర వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. సోదాలు కొనసాగుతుండటంతో పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉం

### పి.యు.సి కమిటీ సమావేశంలో పలు ప్రభుత్వ సంస్థలపై సమీక్ష.

అమరావతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ (పి.యు.సి) సమావేశం కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ గారి అధ్యక్షతన గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు గారు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పలు కీలక సంస్థలు, వాటి కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంస్థల పనితీరు తదితర అంశాలపై కమిటీ సభ్యులు సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ సంస్థలు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాయా, ప్రజలకు అందాల్సిన సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రధానంగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, అమలవుతున్న కార్యక్రమాలపై చర్చ జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చేపడుతున్న చర్యలను కమిటీ పరిశీలించింది.అలాగే ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ పరిధిలో పట్టణ మౌలిక వసతుల నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ, వాటి సమర్థ వినియోగం వంటి అంశాలపై చర్చించారు.ఏపీ రాష్ట్ర చేనేత కార్మికుల సహకార సంఘం లిమిటెడ్ (ఆప్కో) ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్, సహకార సంఘాల బలోపేతం, చేనేత రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై కూడా సమీక్ష జరిగింది.ఏపీ ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు (ఖాఏఎం) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కల్పన, గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం, స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఖాదీ ఉత్పత్తుల అభివృద్ధి తదితర అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు.అదేవిధంగా ఏపీ విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఖఐవిఐఆ) ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, సంక్షేమ శాఖలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి, నిర్మాణ పనులు, వాటి పురోగతి, నాణ్యతా ప్రమాణాలు తదితర అంశాలను సమావేశంలో పరిశీలించారు.ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని కమిటీ సమావేశంలో సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా ఆయా సంస్థల పనితీరు ఉండాలని చర్చించారు. ఈ సమావేశం ద్వారా వివిధ ప్రభుత్వ సంస్థల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలపై పి.యు.సి కమిటీ సమగ్రంగా సమీక్షించింది.

### సింగరేణి నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సింగరేణి నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, మైనింగ్ రంగాల్లోకి సింగరేణి విస్తరించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. కర్ణాటకలోని దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాకులో అన్వేషణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్, వనాడియం, టైటానియం వంటి భవిష్యత్ కీలక ఖనిజాల అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ ఖనిజ వేలాల్లో సింగరేణి చురుకుగా పాల్గొనాలని సూచించారు.వైనే స్ఫూర్తితో దేవదుర్గ ప్రాజెక్టును విజయవంతం చేసి, కీలక ఖనిజాల రంగంలో సింగరేణి విస్తరణకు బలమైన పునాది వేయాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణిని మరింత లాభదాయకంగా తీర్చిదిద్ది, భవిష్యత్ తరాలకు

# ఇరాన్ ఆర్థిక జీవనాడులే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలు..

వాషింగ్టన్,ఇరాన్‌పై అమెరికా ఆర్థిక ఒత్తిడి మరింత తీవ్రతరమైంది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్'తో ఇరాన్ ఆర్థిక జీవనాడులను లక్ష్యంగా చేసుకున్న అమెరికా.. చమురు, షిప్పింగ్, సాంకేతిక, బంగారం, డిజిటల్ ఆస్తుల రంగాలపై ఆంక్షలు కఠినతరం చేస్తోంది. మరోవైపు అమెరికాను నమ్మలేమంటున్న ఇరాన్.. శాంతి చర్చలకు తిరిగి రావడంపై సైనిక, రాజకీయ నాయకత్వంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మధ్యవర్తిత్వం, హోర్ముజ్ జలసంధిపై చర్చలు కీలకంగా మారాయి. అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ఇప్పుడు ఆర్థిక రంగం మరో కీలక పోరాట వేదికగా మారింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు మిగిలిన ప్రధాన ఆదాయ మార్గాలను దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా భారీ ఆంక్షల కార్యక్రమాన్ని ప్రకటించింది. ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్ పేరుతో చేపట్టిన ఈ చర్యల్లో ఇరాన్‌కు చెందిన డిజిటల్ ఆస్తులు, బంగారం, విమానయాన, సాంకేతిక, షిప్పింగ్ నెట్‌వర్క్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.

ఆర్థికంగా ఇరాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యం

ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరింత పెంచుతోంది. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగించే ఇతర దేశాలపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. అయితే ఆ దేశాలపై వెంటనే ఆంక్షలు విధించలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని అమెరికా ఆర్థిక అధికారులు కూడా అంగీకరించినట్లు సమాచారం. ఈ వ్యూహం ద్వారా ఇరాన్‌కు విదేశీ ఆదాయం, వాణిజ్య మార్గాలు, అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలను కష్టతరం చేయాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే యుద్ధం, ఆంక్షలతో నష్టపోతున్న ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత సవాలుగా మారే అవకాశం ఉంది.

ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలకు హెచ్చరిక

ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలను కూడా అమెరికా హెచ్చరిస్తోంది. ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు తెంచుకోవాలని ఒత్తిడి తెస్తోంది. అయితే ప్రస్తుతం అన్ని దేశాలపై శిక్షాత్మక చర్యలు ప్రకటించకపోవడం వెనుక ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న అమెరికాకు ఆందోళన ఉన్నట్లు తెలుస్తోంది. ఇది అమెరికా వ్యూహంలో కీలక అంశం. ఒకవైపు ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని ప్రయత్నిస్తూనే.. మరోవైపు ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని నియంత్రించాల్సిన పరిస్థితి అమెరికాకు ఉంది.

అవసరమైతే మళ్లీ సైనిక దాడులు?

ఆర్థిక ఆంక్షలతో పాటు అమెరికా సైనిక ఎంపికలను కూడా పూర్తిగా పక్కన పెట్టలేదు. ఇరాన్ అమెరికా సైనిక బలగాలను లక్ష్యంగా చేసుకుంటే లేదా పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తే తిరిగి సైనిక దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ స్పష్టం చేశారు. దీంతో ఇరాన్‌పై అమెరికా ఒత్తిడి మూడు దిశల్లో కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఆర్థిక ఆంక్షలు, దౌత్యపరమైన ఒత్తిడి, అవసరమైతే సైనిక చర్య.

ఇరాన్‌లో అంతర్గతంగా భిన్న స్వరాలు

అమెరికాతో యుద్ధాన్ని ముగించే విషయంలో ఇరాన్ నాయకత్వంలోనూ భిన్న అభిప్రాయాలు కనిపిస్తున్నాయి. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ యుద్ధాన్ని ముగించేందుకు ఇదే సరైన సమయమని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రస్తుతం తనకు అనుకూలమైన స్థితిలో ఉందని, గౌరవప్రదమైన పరిస్థితుల్లో యుద్ధాన్ని ముగించవచ్చని ఆయన అన్నారు. అయితే ఇరాన్ సైనిక నాయకత్వం మాత్రం మరింత కఠిన వైఖరిని ప్రదర్శిస్తోంది. ఆగస్టు 21న సాయుధ దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహీ.. అమెరికా ఏదైనా తప్పిదానికి పాల్పడితే తీవ్ర, విధ్వంసకర ప్రతిస్పందన తప్పదని హెచ్చరించారు. ఇరాన్ రాజకీయ నాయకత్వం చర్చలకు కొంత సానుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. సైనిక, భద్రతా వ్యవస్థ మాత్రం అమెరికాను నమ్మడం లేదని స్పష్టమవుతోంది.

అసిమ్ మునీర్ మధ్యవర్తిత్వం కీలకం

ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ టెహ్రాన్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఘలీబాఫ్, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్‌కు చెందిన కీలక వ్యక్తులతో సమావేశమయ్యారు. మునీర్ పర్యటనకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. ఇరాన్‌ను మళ్లీ చర్చలకు తీసుకురావడంలో పాకిస్థాన్ తన ప్రభావాన్ని ఉపయోగించాలని ట్రంప్ కోరినట్లు తెలుస్తోంది.



ఇరాన్ సైనిక నాయకత్వంతోనే అసలు చర్చ

మునీర్‌కు ఎదురవుతున్న అసలు సవాలు ఇరాన్ రాజకీయ నాయకత్వాన్ని ఒప్పించడం కంటే.. సైనిక, భద్రతా వ్యవస్థను చర్చలకు సిద్ధం చేయడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. మునీర్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ప్రతినిధి, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కొత్త కార్యదర్శి జనరల్ మొహ్సెన్ రెజాయితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరాన్ సైనిక వ్యవస్థకు, అగ్ర నాయకత్వానికి మధ్య రెజాయి కీలక వారధిగా ఉన్నారు. ఇరాన్ నిర్ణయాల్లో ప్రస్తుతం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ , విస్తృత భద్రతా వ్యవస్థ ప్రభావం పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు.

అమెరికాను మేం నమ్మం.. ఇరాన్

మునీర్‌తో చర్చల్లో ఇరాన్ వైఖరిలో పెద్దగా మార్పు కనిపించలేదు. అమెరికాపై తమకు నమ్మకం లేదని, ముందుగా అమెరికా తన ప్రవర్తనను మార్చుకోవాలని మొహ్సెన్ రెజాయి స్పష్టం చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. పార్లమెంట్ స్పీకర్ ఘలీబాఫ్ కూడా అమెరికానే తన హామీలను అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అధ్యక్షుడు పెజెష్కియన్ సైతం అమెరికా తన వైఖరి, స్వరాన్ని మార్చుకోవాలని మునీర్ ద్వారా వాషింగ్టన్‌కు చెప్పాలని కోరారు. బలప్రయోగం, బెదిరింపులు చర్చల ప్రక్రియను మరింత క్లిష్టం చేస్తాయని ఆయన హెచ్చరించారు.

హోర్ముజ్ జలసంధిపైనా చర్చలు

యుద్ధాన్ని ముగించే చర్చలతో పాటు హోర్ముజ్ జలసంధి అంశం కూడా అత్యంత కీలకంగా మారింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వానికి సమాంతరంగా ఒమన్ కూడా ఇరాన్‌తో హోర్ముజ్‌లో నౌకాయాన నిబంధనలపై చర్చలు కొనసాగిస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో హోర్ముజ్ అత్యంత కీలక మార్గం. ఇరాన్, ఒమన్ భౌగోళిక పరిధిలో ఉన్న ఈ జలసంధి ద్వారా అంతర్జాతీయ ఇంధన రవాణా జరుగుతుంది. అందువల్ల దీని భద్రత, నౌకాయానం సాధారణ స్థితికి రావడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా కీలకం.

పాకిస్థాన్ ప్రయత్నాలకు ఎంత ఫలితం?

మునీర్ పర్యటన అనంతరం పాకిస్థాన్ అధికారులు చర్చలు సానుకూలంగా జరిగాయని, గణనీయమైన పురోగతి సాధించామని ప్రకటించారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, యుద్ధానికి ముగింపు పలకడం వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరిగినట్లు పాకిస్థాన్ తెలిపింది. అయితే ఇరాన్ నుంచి ఇప్పటివరకు వచ్చిన సంకేతాలు చూస్తే తక్షణ ఒప్పందానికి మార్గం సుగమమైందని చెప్పడం కష్టం. ఇరాన్ సైనిక నాయకత్వం అమెరికాపై తీవ్ర అనుమానంతో ఉంది. రాజకీయ నాయకత్వం మాత్రం యుద్ధాన్ని ముగించాల్సిన అవసరాన్ని గుర్తిస్తోంది.

ఇదే అసలు ప్రశ్న...

అమెరికా ఆర్థిక ఆంక్షలను మరింత పెంచుతుందా? ఇరాన్ వాటికి ఎలా ప్రతిస్పందిస్తుంది? మునీర్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ మళ్లీ అమెరికాతో చర్చలకు వస్తుందా? హోర్ముజ్ జలసంధి సాధారణ నౌకాయానానికి ఎప్పుడు తెరుచుకుంటుంది? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబోయే రోజుల్లో కీలకం. ప్రస్తుతం పరిస్థితి చూస్తే అమెరికా ఆర్థిక ఒత్తిడి పెంచుతుండగా.. ఇరాన్‌లో రాజకీయ నాయకత్వం చర్చలకు కొంత సానుకూలంగా, సైనిక వ్యవస్థ మాత్రం కఠిన వైఖరిలో ఉంది. ఈ రెండు వైఖరుల మధ్య వారధిగా పాకిస్థాన్ అసిమ్ మునీర్ వ్యవహరించగలరా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.మొత్తంగా.. ఇరాన్‌పై అమెరికా 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' ఆ దేశ ఆర్థిక జీవనాడులపై ఒత్తిడిని పెంచుతోంది. మరోవైపు ఇరాన్ సైనిక నాయకత్వం వెనక్కి తగ్గే సూచనలు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం, ఒమన్ హోర్ముజ్ చర్చలు, అమెరికా తదుపరి ఆంక్షలు ఈ మూడు పరిణామాలే యుద్ధ భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

# సర్వే నంబర్ 7పై కమిటీ కీలక నివేదిక..



శేరిలింగంపల్లి: ఖానామెట్ గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువు పరిరక్షణ, పునరుద్ధరణ అంశం మరోసారి చర్చకు దారితీసింది. చెరువు పరిధిలోని భూమి హక్కులు, సర్వే నంబర్లపై భిన్న వాదనలు కొనసాగుతున్న నేపథ్యంలో, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ఆదేశాల మేరకు ఏర్పాటైన సంయుక్త కమిటీ తన పరిశీలన నివేదికను సమర్పించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో దాఖలైన O.A. No.74 of 2026కు సంబంధించి 30 ఏప్రిల్ 2026న జారీ చేసిన ఆదేశాల మేరకు రంగారెడ్డి కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పర్యావరణ శాఖల అధికారులు 7 జూలై 2026న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం 7 ఆగస్టు 2026 తేదీతో నివేదిక రూపొందించి, 11 ఆగస్టు 2026న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందు దాఖలు చేశారు.

సర్వే నంబర్ 7పై కమిటీ కీలక నివేదిక..

కమిటీ నివేదిక ప్రకారం ఖానామెట్ సర్వే నంబర్ 7లోని 6.5 ఎకరాల భూమి ఈదులకుంట చెరువు శిఖం భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. ఈ భూమిని నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చినట్లు నివేదిక పేర్కొంది. ఖానామెట్ గ్రామ మ్యాప్, సర్వే ఆఫ్ ఇండియా టోపోగ్రాఫిక్ స్కెచ్‌లు, పాత ఉపగ్రహ చిత్రాలను పరిశీలించిన కమిటీ.. సర్వే నంబర్ 7ను చెరువు ప్రాంతంగా గుర్తించినట్లు తెలిపింది. ముఖ్యంగా 1989 నాటి ఉపగ్రహ చిత్రాల్లో తమ్మిడికుంట నుంచి ఈదుల కుంటకు నీటి ప్రవాహ సంబంధం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని పేర్కొంది.

నిర్మాణంపై కమిటీ అభ్యంతరం..

ఎస్.వి.ఎస్. కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణ కార్యకలాపాలు ఖానామెట్ సర్వే నంబర్ 7లోనే ఉన్నాయని కమిటీ నిర్ధారించింది. అయితే డెవలపర్ మాత్రం ఆ భూమి కూకట్‌పల్లి సర్వే నంబర్లు 1003--1006లోని 13.17 ఎకరాల ప్రైవేట్ పట్టా భూమి అని వాదిస్తున్నట్లు నివేదికలో నమోదైంది.డెవలపర్ తన వాదనకు రెగ్యులరైజేషన్, రిజిస్ట్రేషన్ పత్రాలు, దీర్ఘకాల విద్యుత్ సర్వీసులు, భవన అనుమతులు, ఇరిగేషన్, రెవెన్యూ ఎన్‌ఓసిలను ఆధారాలుగా చూపుతున్నట్లు కమిటీ వివరించింది.పక్కా ఆధారాలు సేకరించిన అనంతరం హైడ్రా, రెవెన్యూ అధికారులు మే 2026న ప్రాంతంలోకి వెళ్లి సర్వే నెంబర్ 7 చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అనధికార నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ అధికారులు హైడ్రా సహాయం కోరినట్లు కూడా పేర్కొంది. అయితే ఈ చర్యల అనంతరం సంబంధిత భూ యజమానులు హైకోర్టును ఆశ్రయించడంతో పరిణామాలు మరో మలుపు తిరిగాయి. డబ్ల్యూ. పీ.30773 ఆఫ్ 2021, డబ్ల్యూ. పీ.22143 ఆఫ్ 2024 తదితర కేసుల్లో హైకోర్టు ఆదేశాలు ఈ భూముల హక్కులు, స్వాధీనం, సర్వే ఓవర్‌ల్యాప్ అంశాలపై కీలకంగా మారాయి. పీఎం.2395--2397 ఆఫ్ 2026లో కూకట్‌పల్లి భూమికి సంబంధించి పునరుద్ధరణ, కంచె, నిర్మాణాలు, విద్యుత్ సరఫరా ఉన్నట్టు పేర్కొన్నారు.అత్యంత కీలకంగా డబ్ల్యూ. పీ.22409 ఆఫ్ 2026లో 31 జూలై 2026న ఇచ్చిన ఉత్తర్వులో కూకట్‌పల్లి భూమి ప్రైవేట్ పట్టా భూమిగా, ఖానామెట్ సర్వే నంబర్ 7తో ఓవర్‌ల్యాప్ కాలేదని వెల్లడించింది.దీంతో ఈదుల కుంట చెరువు పునరుద్ధరణ చర్యల పరిధి నుంచి కూకట్‌పల్లి భూమిని మినహాయించినట్లు కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న అనుమతులను గౌరవించాలని, విద్యుత్ నిలిపి వేయరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు నివేదిక చెబుతోంది.

కార్యాచరణపై స్పష్టత ఏది?

చెరువు పరిరక్షణకు తదుపరి చర్యల కోసం అంశాన్ని అడ్వకేట్ జనరల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కమిటీ తెలిపింది. చెరువు పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర పర్యవేక్షణ, శాఖల వారీ బాధ్యతలు, అమలు గడువుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను నివేదికలో వెల్లడించలేదనే అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం ఈ వ్యవహారం తదుపరి న్యాయపరమైన ఆదేశాలపై ఆధారపడి ఉంది.

# పోలీసుల ఆధ్వర్యంలో పల్లెనిద్ర

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, గణపవరం గ్రామంలో బుధవారం రాత్రి పోలీసులు 'పల్లెనిద్ర ? ప్రజా అవగాహన కార్యక్రమం'నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోతెలుసుకోవడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పోలీసు అధికారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బీసీ సెంటర్‌లోని వేపచెట్టు అరుగు వద్ద పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం సీఐ కిషోర్ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, సాధ్యమైనంత మేరకు క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం ఒక చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రతి చిన్న సమస్యకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంటూ, సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో అక్రమ మద్యం, గంజాయి, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.అలాగే గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని సీఐ కిషోర్ గారు కోరారు. పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంపొందించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ఎస్ఐ కె. సుధాకర్ గారు మాట్లాడుతూ, సైబర్ మోసాలు, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్, మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింకులకు స్పందించవద్దని సూచించారు.అనంతరం పోలీసులు, గ్రామస్తులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది పంచాయతీ కార్యాలయంలో బస చేశారు.

# నగరిపై గురి...

తిరుపతి, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ) నాయకురాలు, మాజీ మంత్రి ఆర్కే రోజా కు ఈ ఎన్నికలు కీలకంగా మారే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి తర్వాత నగరి రాజకీయాల్లో పరిస్థితులు మారాయి. తెలుగుదేశం పార్టీ ( నుంచి గాలి భాను ప్రకాష్ నాయుడు ) విజయం సాధించడంతో నియోజకవర్గంలో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడ్డాయి.అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రోజా పెద్దగా పట్టించుకోనప్పటికీ, ఇప్పుడు జరగబోయే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆమె రాజకీయ ప్రభావానికి ఒక కొలమానంగా మారవచ్చని స్థానికంగా చర్చ సాగుతోంది. దీంతో నగరి మున్సిపాలిటీపై వైసీపీ ఎలా వ్యూహం రచిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఎమ్మెల్యే భాను ప్రకాష్ మాత్రం ఈ ఎన్నికలను తనకు వచ్చిన అవకాశంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.నగరి పట్టణంలోని ప్రతి వార్డులో టీడీపీ బలాన్ని పెంచేందుకు భాను ప్రకాష్ నాయుడు విస్తృతంగా పర్యటిస్తున్నారు. కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు స్థానిక ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను ప్రజలకు వివరిస్తూ, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై హామీలు ఇస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మున్సిపల్ స్థాయిలోనూ పునరావృతం చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.రోజాను లక్ష్యంగా చేసుకుని భాను వర్గం చేస్తున్న రాజకీయ విమర్శలు కూడా చర్చకు వస్తున్నాయి. ఆమె నియోజకవర్గానికి తరచూ రావడం లేదంటూ 'విజిటింగ్ లీడర్' అనే ప్రచారాన్ని టీడీపీ వర్గాలు తెరపైకి తెస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న అంశాన్ని కూడా ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించే అవకాశం ఉంది. గతంలో చోటుచేసుకున్న ఆడుదా వ్యవహారం కూడా రాజకీయంగా చర్చకు వస్తోందిన గరిలో జనసేన కు కూడా కొంత ప్రభావం ఉంది. అయినప్పటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఉండటం భాను ప్రకాష్‌కు అదనపు బలంగా మారే అవకాశం కనిపిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించిన పరిస్థితుల్లో మున్సిపల్ ఫలితం తన నాయకత్వా నికి కూడా ప్రతిబింబంగా ఉంటుందని భావిస్తూ ఆయన మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు రోజా మాత్రం ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలపై పెద్దగా దృష్టి పెట్టలేదనే అభిప్రాయం ఉంది. నియోజకవర్గంలో ఆమె కార్యక్రమాలు తక్కువగా కనిపించడం వైసీపీకి ఇబ్బందిగా మారే అవకాశముంది. దీనికి తోడు పార్టీలోని అంతర్గత విభేదాలు కూడా ఆమెకు సవాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరి మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ ఎంతవరకు తన పాత ప్రభావాన్ని నిలబెట్టుకుంటుందో, టీడీపీ కొత్త బలంతో ఎలాంటి ఫలితాన్ని సాధిస్తుందో చూడాలి. ఫలితం రోజా రాజకీయ భవిష్యత్తుపై, భాను ప్రకాష్ స్థానిక నాయకత్వంపై ప్రభావం చూపే అవకాశం

### రేసులో రాములమ్మ మంత్రి పదవిపై విజయశాంతి పేరు తెరపైకి

హైదరాబాద్ ,హైదరాబాద్ కొండా సురేఖపై చర్యల చర్చ ఖాళీ అయ్యే స్థానంపై అధిష్టానం కసరత్తు బీసీ మహిళా కోటాలో విజయశాంతికి అవకాశం. మంత్రి కొండా సురేఖ వ్యవహారం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనకు చేరిన నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో మంత్రి పదవిపై కొత్త చర్చ మొదలైంది. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే, ఆమె స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనే దానిపై కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మహిళా ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.సురేఖ స్థానంలో బీసీ మహిళకు అవకాశం కల్పించే అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, విజయశాంతి తన అభ్యర్థిత్వాన్ని పార్టీ పెద్దల వద్ద వినిపిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.గతంలో తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారనే అంశాన్ని విజయశాంతి వర్గాలు గుర్తు చేస్తున్నట్లు సమాచారం. ఢిల్లీ స్థాయిలో ఆమెకు అనుకూలంగా లాబీయింగ్ జరుగుతున్నట్లు ప్రచారం ఊపందుకోవడంతో, కొండా సురేఖ స్థానంలో రాములమ్మకు అవకాశం దక్కుతుందా? అనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

# చైనా 'వాటర్ బాంబ్'.. భారత్‌కు భారీ ముప్పు తప్పదా?



న్యూఢిల్లీ,హిమాలయ ప్రాంతంలో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రకృతి విపత్తులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా నేపాల్–టిబెట్ సరిహద్దుల్లో సంభవించిన ఆకస్మిక వరదలు, హిమపాతం ఘటనల నేపథ్యంలో చైనా నిర్మిస్తున్న భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుపై చర్చ మొదలైంది. అరుణాచల్‌ప్రదేశ్‌కు సమీపంలోని టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న మెడోగ్ డ్యామ్ భవిష్యత్తులో భారత్‌కు ముప్పుగా మారుతుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి.

ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రో ప్రాజెక్టు

టిబెట్‌లోని యార్లంగ్ త్సాంగ్‌పో నదిపై చైనా సుమారు 60 వేల మెగావాట్ల సామర్థ్యంతో భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌ను మించి ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుగా నిలిచే అవకాశం ఉంది. 2033 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.యార్లంగ్ త్సాంగ్‌పో నది టిబెట్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత సియాంగ్‌గా, అనంతరం బ్రహ్మపుత్రగా మారుతుంది. దీంతో ఎగువ ప్రాంతంలో నదీ ప్రవాహంపై చైనాకు పెరుగుతున్న నియంత్రణ భారత్‌కు వ్యూహాత్మకంగా కీలక అంశంగా మారుతోంది.

'వాటర్ బాంబ్'గా ఎందుకు చెబుతున్నారు?

మెడోగ్ ప్రాజెక్టు నిర్మిస్తున్న ప్రాంతం భౌగోళికంగా అత్యంత సున్నితమైన హిమాలయ ప్రాంతంలో ఉంది. ఇక్కడ భూకంపాల ముప్పు అధికంగా ఉండటంతో భారీ డ్యామ్ నిర్మాణంపై కొందరు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ భూకంపం, కొండచరియలు విరిగిపడటం లేదా ఇతర ప్రకృతి విపత్తుల కారణంగా డ్యామ్‌కు నష్టం జరిగితే పెద్ద మొత్తంలో నీరు దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా ప్రవహించే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.ఇదే కారణంగా ఈ ప్రాజెక్టును కొందరు 'వాటర్ బాంబ్'తో పోలుస్తున్నారు. అయితే డ్యామ్ తప్పనిసరిగా ప్రమాదానికి గురవుతుందని చెప్పడానికి ప్రస్తుతం ఆధారాలు లేవు. ప్రాజెక్టు భద్రత, భూకంప నిరోధక సామర్థ్యం, అత్యవసర నీటి విడుదల వ్యవస్థలపై పూర్తి వివరాలు అందుబాటులో ఉండటం అత్యంత కీలకం.

భారత్‌కు ఎలాంటి ముప్పు?

బ్రహ్మపుత్ర నది దిగువ ప్రాంతంలో భారత్ ఉండటం ప్రధాన ఆందోళన. చైనా నదీ ప్రవాహాన్ని భారీగా నియంత్రిస్తే భవిష్యత్తులో నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే భారీ వర్షాల సమయంలో నీటిని ఒక్కసారిగా విడుదల చేస్తే అరుణాచల్‌ప్రదేశ్, అసోం ప్రాంతాల్లో వరదల ముప్పు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు ఉన్నాయి.మరోవైపు, భారత్ కూడా సియాంగ్ నదిపై భారీ బహుళ ప్రయోజన ప్రాజెక్టును ప్రతిపాదించింది. నీటి నిల్వ, వరద నియంత్రణ, విద్యుత్ ఉత్పత్తి వంటి లక్ష్యాలతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది.

నేపాల్ వరదల తర్వాత మరింత చర్చ

నేపాల్–టిబెట్ సరిహద్దుల్లో ఇటీవల చోటుచేసుకున్న ఆకస్మిక వరదలు హిమాలయాల భౌగోళిక సున్నితత్వాన్ని మరోసారి ప్రపంచం దృష్టికి తీసుకొచ్చాయి. మంచు ఫలకాలు విరిగిపడటం, భారీ వర్షాలు, కొండచరియలు వంటి కారణాలతో హిమాలయ నదుల్లో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భారీ ఆనకట్టల భద్రతపై సహజంగానే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అయితే నేపాల్‌లో జరిగిన ప్రతి వరద ఘటనకు అక్కడి ఆనకట్టలే కారణమని చెప్పడం కూడా సరైనది కాదు. ప్రకృతి వైపరీత్యాలకు అనేక కారణాలు ఉండొచ్చు. అందువల్ల శాస్త్రీయ అధ్యయనాలు, భౌగోళిక డేటా, డ్యామ్ భద్రతా నివేదికల ఆధారంగానే తుది అంచనాకు రావాల్సి ఉంటుంది.

భారత్–చైనా మధ్య నీటి భద్రతే కీలకం

భారత్, చైనా మధ్య బ్రహ్మపుత్ర వంటి అంతర్జాతీయ నదులపై సమగ్ర నీటి భాగస్వామ్య ఒప్పందం లేకపోవడం మరో ప్రధాన సవాలు. ఎగువ ప్రాంతంలో భారీ నిర్మాణాలు చేపట్టినప్పుడు దిగువ దేశానికి ముందస్తు సమాచారం, నీటి ప్రవాహ వివరాలు, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయం వంటి అంశాలు అత్యంత అవసరం.హిమాలయాల్లో ప్రకృతి విపత్తులను పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాకపోయినా.. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, పారదర్శక సమాచార మార్పిడి, శాస్త్రీయ పర్యవేక్షణ ద్వారా నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. అందుకే చైనా మెడోగ్ ప్రాజెక్టు విషయంలో భారత్ అప్రమత్తంగా ఉండటంతో పాటు దౌత్యపరంగా కూడా నీటి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.మొత్తంగా చూస్తే.. చైనా నిర్మిస్తున్న మెడోగ్ డ్యామ్ అభివృద్ధి ప్రాజెక్టా? లేక భవిష్యత్తులో భారత్‌కు 'వాటర్ బాంబ్'గా మారే ప్రమాదముందా? అన్నది ఇప్పుడే ఖచ్చితంగా చెప్పలేం. కానీ హిమాలయాల భౌగోళిక సున్నితత్వం, బ్రహ్మపుత్ర నది ప్రాధాన్యం, పెరుగుతున్న ప్రకృతి విపత్తుల నేపథ్యంలో ఈ ప్రాజెక్టుపై నిరంతర శాస్త్రీయ పర్యవేక్షణ, పారదర్శక సమాచార మార్పిడి మాత్రం అత్యవసరం.

# పిల్లల కోసం టాలెంట్ హంట్ నిర్వహిస్తాం



న్యూఢిల్లీ, ఆరోగ్యకరమైన సమాజానికి క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని మనం తరచుగా వింటూ ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. క్రీడారంగంలో పాల్గొనకుండా దానిని పెంపొందించుకోవడం కష్టమని ఆయన తెలిపారు. ఖేలో ఇండియా డైలాగ్‌లో యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, క్రీడలు మనల్ని ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే కాకుండా, మెరుగైన పోటీదారులుగా కూడా తయారు చేస్తాయని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "వందలాది జిల్లాల నుంచి చాలా మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రపంచ క్రీడా రంగంలో తనదైన ముద్ర వేయగల సామర్థ్యం ప్రతి జిల్లాకు ఉంది. ఈ సామర్థ్యాన్ని గుర్తించి మనం ముందుకు సాగాలి. భారత క్రీడలు ఎదుర్కొంటున్న సవాళ్లపైనా నేను ప్రజల దృష్టిని ఆకర్షించాను. అటువంటి సవాళ్లలో ఒకటి ఒలింపిక్స్‌కు సంబంధించింది. ఒలింపిక్స్‌లో ఉన్న అనేక క్రీడలలో భారత్ పాల్గొనడం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి ఉంది." 2012 ఒలింపిక్స్ గురించి ప్రధాని ఏమన్నారు?ప్రధానమంత్రి మోదీ, "2012 ఒలింపిక్స్‌లో భారత్ కేవలం 13 క్రీడాంశాల్లో మాత్రమే పాల్గొంది, అయితే 20కిపైగా క్రీడల్లో పాల్గొనలేదు. ఉదాహరణకు, సర్ఫింగ్, స్పోర్ట్ క్లైంబింగ్. మనకు చాలా పొడవైన సముద్రతీరం, విశాలమైన పర్వత ప్రాంతం ఉన్నాయి. వాటర్ గేమ్స్ , వింటర్ గేమ్స్ వరకు, వాటికి అవసరమైన జనాభా, అందుకు తగ్గ సౌకర్యాలు రెండూ మనకు ఉన్నాయి. కానీ ఈ క్రీడల్లో మనకు బలమైన ప్రాతినిధ్యం లేదు. అందువల్ల, అటువంటి క్రీడల కోసం ఒక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసి, దానిని ముందుకు తీసుకువెళ్లే అవకాశాలపై మనం దృష్టి పెట్టాలి.""5 నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లల ప్రతిభను గుర్తించేందుకు నేను ఒక భారీ ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని ప్రకటించాను. పిల్లలకు ఏ క్రీడపై ఆసక్తి ఉందో మాత్రమే కాకుండా, వారు ఏ క్రీడకు అత్యంత అనుకూలంగా ఉన్నారో కూడా మనం అంచనా వేయాలి. దానికి అనుగుణంగా మనం వారికి శిక్షణ ఇవ్వాలి. ఈ విషయంలో మీకు ప్రభుత్వ పూర్తి మద్దతు లభిస్తుంది. 21వ శతాబ్దానికి ఆధునిక క్రీడా వ్యవస్థను నిర్మించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది," అని ప్రధాని అన్నారు.

క్రీడలు కేవలం ఛాంపియన్‌గా ఎలా ఉండాలో మాత్రమే నేర్పవు.

ఆరోగ్యకరమైన సమాజానికి, మంచి కుటుంబ వ్యవస్థకు, మెరుగైన పని సంస్కృతికి క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని మనం తరచుగా వింటూ ఉంటాం. ఆట మైదానానికి వెళ్లకుండా ఈ స్ఫూర్తిని నేర్చుకోవడం చాలా కష్టం. క్రీడలు మనల్ని ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే కాకుండా, మెరుగైన పోటీదారులుగా కూడా తయారు చేస్తాయి. పైకి లేవడం, కిందపడటం... పడిపోయిన తర్వాత మళ్లీ లేవడం... క్రీడలు ఈ స్ఫూర్తిని మనలో పెంపొందిస్తాయి అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

# తెలంగాణలో జనగణనకు గెజిట్ నోటిఫికేషన్




హైదరాబాద్: తెలంగాణలో జనఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జనఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

వ్యక్తిగత వివరాల నమోదు

జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు? వారి వృత్తి ఏమిటి? వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.

వలసల వివరాలపై ప్రత్యేక దృష్టి

ప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జనఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు.

# మీనాక్షి నటరాజన్ చేతులెత్తేసేరా ...



హైదరాబాద్, ఆగస్టు 27,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్‌ను ఏఐసీసీ నియమించినప్పుడు.. అధికారంలో ఉన్న పార్టీలో చెలరేగుతున్న ఆధిపత్య పోరును, అసమ్మతులను ఆమె అరికడతారని అధిష్టానం, పార్టీ కేడర్ భావించాయి. రాహుల్ గాంధీ బృందంలో అత్యంత కీలక సభ్యురాలిగా, సాదాసీదా జీవితం గడిపే అవినీతి రహిత నాయకురాలిగా ఆమెకున్న గుర్తింపు తెలంగాణలోని ముఠా రాజకీయాలను గాడిలో పెడుతుందని భావించారు. అయితే, ఆచరణలో తెలంగాణ కాంగ్రెస్ నేతల స్వయంప్రతిపత్తి, వర్గ రాజకీయాల ముందు ఏఐసీసీ ప్లానింగ్ పూర్తిగా తేలిపోయిందనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గాంధీ భవన్ వేదికగా జరుగుతున్న ఆధిపత్య పోరును, ముఖ్యమంత్రి వర్గానికి, మిగిలిన సీనియర్ నేతలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో మీనాక్షి నటరాజన్ వైఖరి అత్యంత మెతకగా ఉందనే అభిప్రాయం బలపడింది. విమర్శలు, వివాదాలు రచ్చకెక్కిన ప్రతిసారీ సమీక్షలు , అంతర్గత చర్చలు లేదా కమిటీల పేరుతో సమయాన్ని గడపడమే తప్ప .. పార్టీ క్రమశిక్షణను దాటిన బడా నేతలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం ఆమె చేయలేకపోయారు. దీనివల్ల అసమ్మతి నేతలకు ఏఐసీసీ పట్ల భయం లేకుండా పోయిందనే టాక్ వినిపిస్తోంది. అసమ్మతి స్వరాలు పెరిగినప్పుడు రాజీ మార్గాలు వెతకడం వేరు, కఠిన నిర్ణయాలతో పార్టీ లైన్ దాటకుండా చేయడం వేరు. తెలంగాణ కాంగ్రెస్ సంస్కృతికి తగ్గట్లుగా కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడమే ఆమె వైఫల్యంగా కనిపిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్‌లో సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న పట్టు, అదే సమయంలో కేబినెట్ మంత్రులు ,పాత తరం కాంగ్రెస్ నేతల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకతను సమన్వయం చేయడంలో ఇన్‌ఛార్జ్ వ్యవస్థ విఫలమైంది. ఒకవైపు మంత్రుల మధ్య అంతర్గత పోరు, కొండా సురేఖ ఎపిసోడ్ వంటి ఘటనలు మీడియా ముందుకు వచ్చి పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్నా.. కేవలం అధిష్టానానికి నివేదికలు పంపడానికే ఇన్‌ఛార్జ్ పరిమితమయ్యారనే కామెంట్లు వస్తున్నాయి. ఈ అంతర్గత బలహీనతల నడుమ, మధ్యప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేయగా తెలంగాణలోని ఓ ప్రైవేట్ కేసు వివరాల వల్ల రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్‌ను తిరస్కరించింది.

# యాదాద్రి గుడిలోనూ ఆంధ్రా- తెలంగాణ వివాదమా?



హైదరాబాద్,తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత యాదాద్రి దేవస్థానం బోర్డు నియామకాలపై.. ప్రముఖ నటుడు చిరంజీవి సతీమణికి ఇచ్చిన పదవిపై చేసిన పరోక్ష వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. దశాబ్ద కాలం కిందటి ప్రాంతీయ విభజన రేఖలను మళ్లీ గీసేలా ఆమె మాట్లాడటంపై సామాజిక వర్గాలు, మేధావుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాజకీయ ఉనికి కోసం పాత మంత్రమేనా?

తెలంగాణ సాధన సఫలీకృతమై ఎన్నో ఏళ్లు గడిచినా.. ఇంకా "ఆంధ్రా–తెలంగాణ" ముద్రలతో విద్వేషాలను రగిలించే ప్రయత్నం చేయడం కవిత రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భక్తి, దేవాలయాలకు ప్రాంతీయ విద్వేషాలను ఆపాదించడం ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సమంజసం కాదనే నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

చిరంజీవి సెటిల్ అయ్యింది తెలంగాణలోనే..

చిరంజీవి కుటుంబం చెన్నై వదిలిన తర్వాత దశాబ్దాలుగా హైదరాబాద్‌లోనే స్థిరపడింది. వారి పిల్లలు ఇక్కడే పెరిగారు.. ఇక్కడే నటులుగా గుర్తింపు పొందారు. ఆస్తులు, వ్యాపారాలు, జీవితం అంతా తెలంగాణతోనే ముడిపడి ఉన్నప్పుడు.. ఇంకా వారిపై 'ఆంధ్ర' ముద్ర వేయడం ఎంతవరకు సమంజసం? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తున్నారు.చిరంజీవి సతీమణి పుట్టి పెరిగిన ప్రాంతం ఆంధ్రా కావచ్చు, కానీ ఆమె నివాస ప్రాంతం హైదరాబాద్. తెలంగాణలోనే జీవిస్తూ ఈ ప్రాంతంతో మమేకమైన వారిని కూడా "పరాయి"వారిగా చూడటం సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతోంది. యాదాద్రి దేవస్థానంలో ఒక ప్రముఖురాలికి పదవి ఇస్తే, దానిని ప్రాంతీయ హక్కుల పోరాటంగా చిత్రీకరించడం సమర్థనీయం కాదు. ఆధ్యాత్మిక క్షేత్రాలు అందరికీ సమానమేనన్న కనీస ధర్మాన్ని ఇక్కడ విస్మరించారు.

అభివృద్ధి రాజకీయం కావాలో.. ప్రాంతీయ విద్వేషాలు కావాలో..

తెలంగాణ ప్రయోజనాలు, స్థానికులకు ప్రాధాన్యత అనే నెపంతో పాత వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి ప్రజల మధ్య చీలికలు తేగలమని భావించడం భ్రమ మాత్రమే. తెలంగాణ ప్రజలు ఈ తరహా ప్రాంతీయ విద్వేష రాజకీయాలను ఎప్పుడో దాటి ముందుకు వెళ్లారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించి రాజకీయాలు చేయాల్సింది పోయి.. దేవాలయాల వేదికగా ప్రాంతీయ ముద్రలు వేస్తూ వివాదాలు సృష్టించడం తెలంగాణ రాజకీయ సంస్కృతికే మచ్చ అని నెటిజన్లు, విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో రాజకీయంగా ప్రాధాన్యం పొందిన ఆంధ్రా, తెలంగాణ అంశాలను మరోసారి తెరపైకి తీసుకురావడం వల్ల ప్రజల్లో ప్రాంతీయ విభేదాలు పెరిగే అవకాశం ఉందని కొందరు మేధావులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర విభజన జరిగిన ఎన్నో సంవత్సరాల తర్వాత కూడా ఇలాంటి అంశాలను రాజకీయంగా ఉపయోగించుకోవడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు.మొత్తంగా యాదాద్రి దేవస్థానం అంశంతో మొదలైన ఈ వివాదం మరోసారి ఆంధ్రా, తెలంగాణ ప్రాంతీయ రాజకీయాలపై చర్చకు తెరతీసింది. కవిత వ్యాఖ్యలు నిజంగా తెలంగాణ హక్కుల పరిరక్షణలో భాగమా? లేక పాత ప్రాంతీయ విభేదాలను మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నమా? అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది.

# సిద్ధిపేట మున్సిపాలిటీలో ఇంకా 'పాత' దందాలేనా..



సిద్ధిపేట, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. సిద్ధిపేట మున్సిపాలిటీలో మాత్రం ఇంకా పాత పాలనా విధానాలే కొనసాగుతున్నాయనీ, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో జరుగుతున్న పలు వ్యవహారాలు దీనిపై అనేక అనుమానాలకు తావిస్తున్నాయని బీజేపీ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్ ఆరోపించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, టెండర్లు, బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన గురువారమిక్కడ మాట్లాడుతూ...సిద్ధిపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఓ వ్యాపారవేత్తకు సంబంధించిన వ్యవహారంలో, ఇంటికి అధికారికంగా హౌస్ నంబర్ కేటాయించకముందే ఆ ఇంటి ముందు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయని వేణుగోపాల్ తెలిపారు. అదే సమయంలో 12 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు కనీస మౌలిక వసతులు, సీసీ రోడ్లు అందకపోవడం ఏ విధమైన పాలనా విధానమో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని వేణుగోపాల్ ప్రశ్నించారు.

కాంట్రాక్టర్ల పేర్లతో టెండర్లు.. పనులు మాత్రం వేరేవారి చేతుల్లో..

కొంతమంది కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొచ్చి వారి పేర్లతో టెండర్లు వేయించి, అనంతరం ఆ పనులను సంబంధిత వ్యక్తులే నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో టెండర్ల ప్రక్రియ, పనుల అమలు, చెల్లింపులు తదితర అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.

సరుకు రాకముందే రూ.5 లక్షల బిల్లులా

ఇటీవల సుమారు రూ.5 లక్షల విలువైన బ్లీచింగ్ పౌడర్ టెండర్ విషయంలో మరో తీవ్రమైన ఆరోపణ వెలుగులోకి వచ్చిందని వేణుగోపాల్ అన్నారు. మున్సిపాలిటీకి ఒక్క బస్తా బ్లీచింగ్ పౌడర్ కూడా సరఫరా కాకముందే బిల్లులు చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయని, ఇందులో వాస్తవమెంతో అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలని డిమాండ్ చేశారు. సరఫరా వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, చెల్లింపుల రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని పేర్కొన్నారు.

రూ.750 బస్తా.. రూ.1,150కు టెండర్

మరోవైపు సుమారు రూ.16 లక్షల విలువైన బ్లీచింగ్ పౌడర్ టెండర్‌లోనూ ధరల విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధర ప్రకారం సుమారు రూ.750 విలువ చేసే బస్తాను రూ.1,150 వరకు ధర పెంచి టెండర్ ప్రక్రియ చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసే వస్తువులకు మార్కెట్, ప్రభుత్వ ధరలతో పోల్చి టెండర్ ధరలను నిర్ణయించారా? లేదా? అనే అంశాన్ని విచారణలో తేల్చాలని వేణుగోపాల్ సంబంధిత ఉన్నతాధికారులను కోరారు.

ఎస్టీ కోటా టెండర్లను అడ్డుకునేందుకే నిబంధనలు మార్చారు..

ఎస్టీ కోటా కింద రాష్ట్రవ్యాప్తంగా టెండర్లు నిర్వహించే అవకాశం ఉందని ముందుగానే తెలిసిన సంబంధిత అధికారి, టెండర్ నిబంధనల్లో మార్పులు చేసి కుల ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత జిల్లా నుంచే సమర్పించాలనే నిబంధన చేర్చారనే ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని వేణుగోపాల్ డిమాండ్ చేశారు. టెండర్ నిబంధనలు ఎప్పుడు రూపొందించారు? వాటిని ఎవరు మార్చారు? మార్పులకు కారణాలేమిటి? అనే అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాలన్నారు.

# బీజేపీవైపు మూడ్ ఆఫ్ ది నేషన్...

హైదరాబాద్, వాస్తవానికి ఇప్పట్లో కేంద్రస్థాయిలో ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఎందుకంటే సంకీర్ణ ప్రభుత్వం అయినప్పటికీ.. భాగస్వామ్య పార్టీలతో ఎటువంటి లుకలుకలు లేకుండా చూసుకుంటున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. టిడిపి తో.. అటు నితీష్ కుమార్ పార్టీతో.. ఏకకాలంలో ఉభయ కుశలోపరి అనే పాత్రను నరేంద్ర మోడీ పోషిస్తున్నారు.ఇటీవల కాలంలో నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ పురుడు పోసుకుంది. ఏకంగా జంతర్ మంతర్ వద్ద ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇవి కాస్త సంచలనంగా మారాయి. ఒకరకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. అంతేకాదు జెన్ జెడ్ ను సంతృప్తి పరచడానికి నరేంద్ర మోడీ ఏకంగా ఇన్ స్టాగ్రామ్ లో వీడియోలు చేయాల్సి వస్తోంది. ఈ పరిణామాలు కేంద్రంలో బిజెపి స్థాయిని తగ్గిస్తున్నాయా.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా. కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం సృష్టిస్తుందా.. ఇలా అనేక అంశాల ఆధారంగా మూడ్ ఆఫ్ దినేషన్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆసక్తికరమైన ఫలితాలు వెల్లడయ్యాయి.ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఎన్నికల జరిగితే బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమి ఏకంగా 326 సీట్లతో అధికారంలోకి వస్తుందని తెలుస్తోంది. మరోవైపు ఇండియా కూటమికి 185 సీట్లు లభిస్తాయని సమాచారం. ధరల స్థాయి పెరగడం.. నిరుద్యోగం.. ఇంకా అనేక సమస్యలు దేశంలో ఉన్నాయి. అయినప్పటికీ జెన్ జెడ్.. మిగతా వర్గాలు




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి. ఆయన ఆధ్వర్యంలోనే దేశం బలోపేతం అవుతుందని భావిస్తున్నాయి.ఈ సర్వేలో అనేక ప్రశ్నలను సంధించారు. ప్రధానంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి 67 శాతం మంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. వ్యవస్థ మీద నమ్మకం లేదని కుండబద్దలు కొట్టారు. మిగతా 14 శాతం మంది పరీక్షలు నిష్పక్షపాతంగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని 17 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఎన్నికలలో రిగ్గింగ్.. అవినీతిని అరికట్టే విషయంలో కేంద్రం విఫలమవుతుందని మెజారిటీ యువత అభిప్రాయపడ్డారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140